క్లుప్తంగా

గంగమ్మకు సారె



సారెను అందజేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: మండలంలోని ఆమందూరు బీసీ కాలనీలో వెలసిన గంగమ్మ దేవి ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి పూజలు చేశారు. గంగమ్మ జాతర సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆమె మంగళవారం గ్రామానికి విచ్చేసి ఆలయానికి చేరుకుని అమ్మవారికి చీర, సారెను అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జమ్మళ్ల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు గాలి గుణశేఖర నాయుడు, రవి, గోవిందమ్మ, రేఖ, శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

బుచ్చినాయుడుకండ్రిగ: మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం జూనియర్ అసిస్టెంట్‌గా విరాజిత బాధ్యతలు స్వీకరించారు. గ్రూపు పరీక్ష రాసి జూనియర్ ఎంపికకావడంతో మొదటి పోస్టింగ్‌గా తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి, మంచి పేరు తెచ్చుకోవాలని తహసీల్దార్ భార్గవి ఆమెకు సూచించారు.

ధర్మయ్యకు నివాళులు

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): తొట్టంబేడు మండలం కొనతనేరి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ఎంపీటీసీ జనమాల కాంతమ్మ భర్త ధర్మయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవనాయుడు, ఎంపీడీఓ సురేష్ బాబు గ్రామానికి వెళ్లి ధర్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దహనక్రియలకు సాయం అందజేశారు. అలాగే ధర్మయ్య కుమారుడు జనమాల గురవయ్యను ఓదార్చారు. వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నలుగురిపై కేసు నమోదు

ఏర్పేడు: మండలంలోని మద్రిమందలో జరిగిన భూతగాదా ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి మంగళవారం తెలిపారు. మద్రిమంద ఎస్సీ కాలనీకి చెందిన శివకుమార్‌ను, అదే గ్రామానికి చెందిన ప్రసాద్‌రెడ్డి, సంధ్య, గిరిప్రసాద్‌రెడ్డి, శిల్పారెడ్డి భూతగాదాతో కులం పేరుతో దూషించి దాడిచేసి గాయపరచినట్లు వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా శైలజ



శ్రీకాళహస్తి: బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా పట్టణానికి చెందిన చాగణం శైలజ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదం పొందిన తరుణంలో మహిళల్లో అవగాహన కల్పించి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. తనకు పదవి రావడానికి కారణమైన రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, నిర్మల కిషోర్, మధుకర్, భూపతి శ్రీనివాస వర్మ, సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, కోలా ఆనంద్, చంద్రప్పకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

అరణియార్‌లో దారుణ హత్య



పిచ్చాటూరు : మండలంలోని పాల్ట్రీ కాంప్లెక్స్ వెనుకవైపు అరణియార్ ఒడ్డున గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మంగళవారం ఉదయం పశువుల కాపరులు ఈ విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. ఎస్ఐ మాట్లాడుతూ హతుడికి 30- 35 ఏళ్లు ఉంటాయని, నుదుటిపై బండ రాయితో మోది చంపి ఉంటారని తెలిపారు. మృతదేహం పక్కన మద్యం, వాటర్, సోడా బాటిళ్లు పడి ఉన్నట్లు వెల్లడించారు. మృతుడి ఒంటిపై ఎర్ర రంగు షర్టు, డార్క్ స్పోర్ట్స్‌మన్ ప్యాంటు ఉందన్నారు. రెండు చేతుల మోచేతి కింది భాగంలో సింహం, గుడ్లగూబ టాటూలు ఉన్నాయని చెప్పారు. హతుడి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని సత్యవేదు ప్రభుత్వాస్పత్రికి తరలించామని ఎస్ఐ వెల్లడించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలకరిస్తున్న వృద్ధురాలు



13వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: 'అమ్మా మీకేమైనా సమస్యలు ఉన్నాయా.. నాతో ఏమన్నా పనుందా' ? అంటూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రతి గడపకు వెళ్లి ఈ నాలుగున్నరేళ్లలో వారికి అందిన సంక్షేమ పథకాల వివరాలను తెలిపి అందజేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని 13వ వార్డులో ముత్యాలమ్మ గుడి వీధిలో సర్దార్‌వీధి, దోబీఘాట్, సత్యసాయి స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆ ప్రాంతంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను విన్నవించారు. వెంటనే పురపాలక సంఘ కమిషనర్ రమేష్‌బాబుకు తెలిపి వెంటనే చేయాలని ఆదేశించారు. కొంతమంది ఇంటి పట్టాలు కావాలని అడిగారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అడుగడుగునా ఆయనకు నీరాజనాలు పలుకుతూ హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేను చూడాలంటే గతంలో ఊరందూరో లేకపోతే హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదన్నారు. అయితే ఈ నాలుగున్నరేళ్లలో రెండుసార్లు ఎమ్మెల్యే మా ఇంటికే వచ్చారని ఓ మహిళ అన్నారు. ఎమ్మెల్యేను ఆలింగనం చేసుకుని మళ్లీ నువ్వే ఎమ్మెల్యే అంటూ దీవించారు. కొందరు అనారోగ్య సమస్యలు తెలుపగా పార్టీ కార్యాలయానికి వస్తే సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామని, సాధ్యమైనంత వరకు అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రజాసంక్షేమం కోసం సీఎం జగనన్న అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ ఎమ్మెల్యే మూడుసార్లు వెళ్లే విధంగా చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. నేడు ఎమ్మెల్యే ప్రజాసేవకులను ప్రతి ఇంటికీ వెళ్లాలని జగనన్న చెప్పారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జనార్దన్ రావు పవార్, శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణాధ్యక్షుడు పగడాల రాజు, నాయకులు ముత్యాల పార్థసారథి, అట్ల రమేష్, పుష్ప, బ్రహ్మయ్య, రాజేష్, కార్తీక్, కపిల్, శేఖర్, భూపతి, సమీర్, శివ, బాల, కంతా ఉదయ్, చింతామణిపాండు, సురేష్, పఠాన్ ఫరీద్, హరినాయుడు, దాము, మధు, శ్యామలమ్మ, ఫజల్, శివకుమార్, దాము, హరినాయుడు, దీపిక, మ్యాగీక్లారా, ప్రమీలమ్మ, మాధవి, షర్మిలా ఠాగూర్, రుష్యేంద్రమణి, సునీతాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు ఆదుకుంటాం



బీమా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: ఎలాంటి విపత్కర పరిస్థితిలోనూ అధైర్యపడొద్దని జగనన్న ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భరోసా ఇచ్చారు. మంగళవారం మండలంలోని పులిగుంటలో కుటుంబ పెద్దను పోగొట్టుకున్న బాధితురాలు లతకు రూ.5 లక్షలు వైఎస్సార్ బీమా చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ లత భర్త రమేష్ మరణించడంతో ఆమె కుటుంబ సభ్యులు వైఎస్సార్ బీమాకు దరఖాస్తు చేసుకోగా నెల తిరగక ముందే రూ.5 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మధుసూదన్ రావు, సర్పంచ్ శ్యామల, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, సర్పంచ్ కిరణ్‌కుమార్, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, వైస్ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శంకర్ రెడ్డి, నాయకులు మోహన్, చెంగల్రాయ రెడ్డి, బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళి

మండలంలోని కారూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు మణిరెడ్డి తల్లి జైసంపూర్ణమ్మ సోమవారం రాత్రి మరణించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కారూరు గ్రామానికి చేరుకుని జైసంపూర్ణమ్మ భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. మణిరెడ్డి, రామచంద్రారెడ్డిని ఓదార్చారు.

పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్యం



రేణిగుంట: గాజులమండ్యంలో హెల్త్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

- ప్రజల సంక్షేమమే సీఎం జగనన్న ధ్యేయం
- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి, బియ్యపు పవిత్రారెడ్డి

రేణిగుంట: పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిదే అని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. మండలంలోని గాజులమండ్యం సచివాలయం ఆవరణలో మంగళవారం సర్పంచ్ గంగారి రమేష్ అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు అన్ని వైద్య పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అనంతరం అవసరమైన వారికి కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా సీఎం జగనన్న వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. సంక్షేమ పాలనను ఆశీర్వదించి మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతామన్నారు. అనంతరం శిబిరానికి విచ్చేసిన రోగులకు మండల వైద్యాధికారి డాక్టర్ ఛత్రప్రకాష్‌రెడ్డి బృందం వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. నేత్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేశారు. అనంతరం మాతాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగనన్న పోషణ పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జువ్వల ధనంజయరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటరత్నమ్మ, సచివాలయ కన్వీనర్ సీవీకె రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ చంద్రబాబు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదవారికి ఉచిత వైద్యం



శ్రీకాళహస్తి: సమావేశంలో మాట్లాడుతున్న బియ్యపు పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: ప్రతి పేదవాడికి ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్నదే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం వాగివేడు సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఐసీడీఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిసన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిం, గర్భిణులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సుమారు 525 మందికి వైద్యసేవలు అందించి, అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, ఎంపీడీఓ రఫీ, సర్పంచ్ వనమ్మ, ఎంపీటీసీ రాజారెడ్డి, వాసుదేవరెడ్డి, శంకర్ యాదవ్, పెంచలయ్య, చెంగల్‌రాయులు, పాపయ్యయాదవ్, నరసింహారెడ్డి, ఎంపీటీసీ పార్వతి, సుబ్బరత్నమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు సర్పంచ్ చెంగల్‌రాజు అన్నారు. మంగళవారం మండలంలోని మడిబాక పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో వైద్యసిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ త్వరలోనే పంచాయతీ పరిధిలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ప్రజలకు వైద్యసేవలు అందిస్తామన్నారు. సీహెచ్ఓ దివ్యశ్రీ, ఏఎన్ఎం లలిత, ఆశా కార్యకర్త వెంకటమ్మ పాల్గొన్నారు.

అమ్మవారి స్తోత్రమాలిక పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో మంగళవారం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అమ్మవారి స్తోత్రమాలిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదవిజ్ఞాన సమితి ట్రస్టు వారు దేవి నవరాత్రి పూజా విధానాన్ని మహిళలకు సులభంగా అర్థమయ్యే విధంగా తీసుకురావడం సంతోషకరమన్నారు. వీటిని ఉచితంగా పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి ప్రవీణ, సాయి ప్రభాకర్, మధు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

అలంకరణ వస్తువుల సమర్పణ



బంగారమ్మకు అలంకరణ వస్తువులు అందజేస్తున్న రాస్ సిబ్బంది

శ్రీకాళహస్తి: పట్టణంలోని బంగారమ్మ ఆలయంలోని అమ్మవారికి నవరాత్రులు ఉత్సవాలను పురస్కరించుకుని రాస్ సిబ్బంది చంద్రహారం సమర్పించారు. అమ్మవారికి అలంకరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, భక్తులు, రాస్ సభ్యులు, క్లస్టర్ లీడర్లు, రాస్ పొదుపు సంఘాల కార్యక్రమ ప్రాజెక్టు ఆఫీసర్లు బాలాజీరెడ్డి, వెంకటేష్, సిబ్బంది సుబ్బారావు, వినోద్‌కుమార్, జ్యోత్స్న, మీనా, స్వరూప జయలలిత, పల్లవి, గౌతమి పాల్గొన్నారు.

పురోగతి సాధించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ చంద్రశేఖర్

సత్యవేడు: జిల్లాస్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో 25 స్థానం, సోక్‌పిట్స్ నిర్మాణాల్లో 34వ స్థానంలో సత్యవేడు ఉందని, జగనన్న కాలనీల్లో వసతులు కల్పించి పురోగతి సాధించాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం హౌసింగ్ సిబ్బంది, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లలతో ఎంపీడీఓ సమావేశం నిర్వహించారు. జగనన్న కాలనీల్లో ఇళ్లు, మరుగుదొడ్లు, సోక్‌పిట్ల నిర్మాణాలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 622 ఇళ్లు పూర్తి అయ్యాయని, 1,731 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాల్సి ఉందన్నారు. వాటిని పూర్తి చేసేందుకు హౌసింగ్ ఏఈలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుబ్రమణ్యం, వర్క్ ఇన్‌స్పెక్టర్ జే. రమేష్ పాల్గొన్నారు.

'జీతాలు అందలేదనడం అవాస్తవం'

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో విధులు నిర్వహించే హోంగార్డులకు రెండు నెలలుగా జీతాలు రాలేదనడం అవాస్తవమని ఈఓ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ఈనాడు దినపత్రికలో «శివయ్య జీతాలయ్యా» అనే శీర్షిక కథనం ప్రచురితమైందన్నారు. అందులో వారికి రెండు నెలలుగా జీతాలు అందడం లేదని.. పరిస్థితి దయనీయంగా ఉందని వెంటనే జీతాలు చెల్లించే విధంగా అధికార్యులు చర్యలు తీసుకోవాలని వార్త ప్రచురితమైందన్నారు. అయితే ఆలయంలో విధులు నిర్వహించే హోంగార్డులకు నెల నెలా జీతాలు సక్రమంగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. వాస్తవాలు తెలుసుకున్న వార్తలు రాయాలని ఆయన సూచించారు.

వలంటీరు కుటుంబానికి ఆర్థిక సాయం



కిరణ్ కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం 14వ వార్డుకు చెందిన వలంటీరు కిరణ్ ఇటీవల చిత్తూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వేలూరు సీఎంసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కిరణ్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అతని తండ్రి రఘుజెట్టికి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యం మెరుగు పడేవరకు అన్ని విధాలా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పగడాల రాజు, సత్యజెట్టి, శీను జెట్టి, నాగరాజు జెట్టి, కుమార్‌జెట్టి, మురళిజెట్టి, చక్రి జెట్టి, సెన్నీరు కుప్పం శేఖర్, చింతామణిపాండు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సాయం

రేణిగుంట: పట్టణంలోని పాంచాలినగర్‌కు చెందిన కాంతమ్మ కుమార్తె మమత(17) పైచదువులు చదివేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి స్పందించి రూ.10వేలు సాయం అందించి ఆదుకున్నారు. ఇటీవల ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు విద్యార్థిని మమత కళాశాలలో సర్టిఫికెట్లు తెచ్చుకోవడానికి సాయం అందించాలని ఎమ్మెల్యేని కోరింది. మంగళవారం సాయంత్రం రేణిగుంటలో విద్యార్థిని మమతకు వైఎస్సార్‌సీపీ నాయకులు మన్యం శ్రీనివాసులు రెడ్డి, పట్టణ యువత అధ్యక్షుడు ఎంజీ రాజేష్ చేతుల మీదుగా రూ.10వేలు అందించారు. దీంతో ఆమె ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షుడు రఫీవుల్లా, మహేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఎంపీ ప్లేయర్ సెట్ వితరణ..

రేణిగుంట గంగమ్మ ఆలయానికి మంగళవారం రాత్రి ఎంపీ ప్లేయర్ సెట్‌ను వైఎస్సార్‌సీపీ నాయకుడు మన్యం శ్రీనివాసులురెడ్డి వితరణ చేశారు. ఆలయ చైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతినారాయణ, ఎంజీ రాజేష్ పాల్గొన్నారు.

భూ ఆక్రమణకు చెక్



హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

తొట్టంబేడు(శ్రీకాళహస్తి) : మండలంలోని రామచంద్రాపురం వద్ద ప్రభుత్వ భూమి ఆక్రమణకు మంగళవారం రెవెన్యూ అధికారులు చెక్ పెట్టారు. ఆ స్థలంలో హెచ్చరిక బోర్డును సైతం ఏర్పాటు చేశారు. వివరాలు.. రామచంద్రాపురం పరిధిలోని సర్వే నంబరు 90-1లో 1.48 ఎకరాల వివాదాస్పద భూమి ఉంది. గతంలో కొందరు ఈ భూమిని కబ్జా చేసేందుకు యత్నించగా వారిపై కేసులు పెట్టారు. అప్పటి నుంచి ఇందులోకి ఎవరూ ప్రవేశించలేదు. ఇటీవల ఈ భూమిలో 0.60ఎకరాలను తంగేళ్ల పాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి పెట్రోలు బంకు నిర్వహణ కోసం రెవెన్యూ అధికారులు కేటాయించారు. అయితే ఈ భూమిని రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రాత్రికి రాత్రే చదును చేసి నిర్మాణాల కోసం పునాదులు తీశాడు. విషయం తెలుసుకున్నతహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్‌రెడ్డి తమ సిబ్బందిని అక్కడకు పంపించారు. ఆయన ఆదేశాల మేరకు వీఆర్వోలు మునికుమారి, మురళి సదరు భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

జగనన్న సురక్ష పేదలకు శ్రీరామరక్ష



కేవీబీ పురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

కేవీబీపురం: జగన్న ఆరోగ్య సురక్ష పేదల ప్రజలకు శ్రీరామరక్ష అని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం మండలంలోని కాట్రపల్లి సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిమూలం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల్లో విశేష స్పందన లభిస్తోందని, ఇందుకు వైద్యసిబ్బంది, అధికార యంత్రాంగం సమష్టిగా కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సుమారు 6 వేల మందికి వారి వారి గ్రామాల్లోనే వైద్యపరీక్షలు చేసి మందులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

కాట్రపల్లెలో 800 మందికి వైద్యపరీక్షలు

కాట్రపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో 800 మందికి వైద్యపరీక్షలు చేశారు. 50 మందికి పైగా తిరుపతి, శ్రీకాళహస్తి, నెల్లూరు ఆస్పత్రులకు సిఫార్సు చేశారు. ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు మునెమ్మ, సర్పంచ్ సురేంద్ర, గవర్ల కృష్ణయ్య, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాధవిరెడ్డి, నేతలు లాలుబాబుయాదవ్, నందకుమార్, వైస్ ఎంపీపీ శ్రీనివాసయాదవ్ పాలొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం

సత్యవేడు: సీఎం జగన్‌మోహన్ రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఏఎంపురంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆమె వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ రెడ్డితో కలసి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ చెంచులక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా 430 మంది రోగులకు పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎం.శిరీషా, సుజాత ఎంపీడీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముగిసిన జగనన్న ఆరోగ్య సురక్ష

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని అన్ని సచివాలయాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు మంగళవారంతో ముగిశాయి. మండలంలోని ఆలత్తూరు సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పీహెచ్‌సీ వైద్యాధికారి దివాకర్ ఆధ్వర్యంలో వైద్యులు రాజేష్, లహరి, సృజన ఈ సందర్భంగా 413 మందికి వైద్య పరీక్షలు చేశారు.

కడూరులో 634 మందికి వైద్యపరీక్షలు

వరదయ్యపాళెం: మండలంలోని కడూరులో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 634 మందికి వైద్యపరీక్షలు చేశారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 94 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వానికి నివేదించారు.

జగనన్న వైద్య శిబిరం.. ఓ వరం

నాగలాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరంగా మారిందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు తెలిపారు. మండల కేంద్రంలోని వేంబాక్కం ఎంపీపీ పాఠశాలలో జగనన్న వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 478 మందికి నిపుణులు వైద్యపరీక్షలు చేసినట్లు వైద్యాధికారి విజయ్‌కుమార్ తెలిపారు. సర్పంచ్ సుధ, జెడ్పీటీసీ సభ్యురాలు సుమతి, జేసీఎస్ మండల కన్వీనర్ మోహన్ మొదలియార్, ఎంపీపీ సింధు, వైస్ ఎంపీపీ కుమారి, అధికారులు పాల్గొన్నారు.

ఓంకార రూపిణి..

కరుణించు తల్లీ అన్నపూర్ణమ్మ అంటూ భక్తులు అమ్మవారిని మొక్కుకున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజై మంగళవారం అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఎంతో శ్రద్ధతో ఆలయాల్లో దీపారాధనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞానప్రసూనాంబ అమ్మవారి ఉత్సవమూర్తి తపస్సు అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి రంగుల గోపురం వరకు ఊరేగించారు. ఇక బొమ్మల కొలువులో అమ్మవారు చంద్రఘంటగా దర్శనమిచ్చారు.

– శ్రీకాళహస్తి/ఏర్పేడు/ సత్యవేడు/బుచ్చినాయుడుకండ్రిగ/ నారాయణవనం/నాగలాపురం/వరదయ్యపాళెం:



సత్యవేడులో అన్నపూర్ణ దేవి



బుచ్చినాయుడుకండ్రిగ: అన్నపూర్ణదేవిగా పచ్చాలమ్మ



నారాయణవనం: అన్నపూర్ణాదేవి



గాయత్రిదేవిగా దక్షిణ కాళికాదేవి



చంద్రఘంట అలంకరణలో ఏడుగంగల అమ్మవారు



గాయత్రిదేవిగా కాళికాదేవి



మధురమీనాక్షిగా నల్లగంగమ్మ



తపస్సు అలంకరణలో జ్ఞానప్రసూనాంబ



స్కంధమాతగా చాముండేశ్వరి